కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల

- రూ.2కోట్లతో ఇస్కిళ్ల పాఠశాలలో ఆధునిక వసతులు కల్పించిన సుమధుర ఫౌండేషన్
- సౌకర్యాలు మెరుగుపడడంతో ఈ ఏడాది 118మంది విద్యార్థుల చేరిక

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తుండడంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నాయి. మండలంలోని ఇస్కిళ్ల గుండా సత్తయ్య మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాలలో సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించారు. రెండేళ్ల క్రితం రూ. 2 కోట్ల వ్యయంతో పాఠశాలలో అత్యాధునిక వసతులు కల్పించడంతో పాఠశాల రూపు రేఖలు మారిపోయాయి. దీంతో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే వివిధ గ్రామాలకు చెందిన 118 మంది విద్యార్థులు ఈ ఏడాది పాఠశాలలో కొత్తగా చేరడంతో విద్యార్థుల సంఖ్య 226కు చేరింది. దీంతో పాఠశాల విద్యార్థులతో కళకళలాడుతోంది.

పాఠశాలలో ఏర్పాటు చేసిన వసతులు..

సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల భవనం నిర్మాణంతో పాటు విద్యార్థుల, ఉపాధ్యాయులకు అవసరమైన ఫర్నీచర్‌ను సమకూర్చారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, మోడ్రన్ కిచెన్, డైనింగ్‌హాలతో పాటు రెండు డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసి కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. వీటితో పాటు పాఠశాల నిర్వహణకు ముగ్గురు హౌస్ కీపర్లను, నలుగురు వలంటీర్లను నియమించి వారికి వేతనాలు అందిస్తున్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేయడంతో పాటు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనంతో పాటు అదనంగా పౌష్టికాహారాన్ని, సమకూర్చి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దారు.



ప్రార్థనలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థుల సంఖ్య రెట్టింపు..

ఇస్కిళ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న వసతులు, బోధనకు ఆకర్షితులైన తల్లితండ్రులు తమ పిల్లలను చేర్పించడానికి పాఠశాలలో చేర్పించడానికి మొగ్గు చూపుతున్నారు. రామన్నపేట, మునిపంపుల, జనంపల్లి, ఎన్నారం, కక్కిరేణి, ఉత్తటూరు, లచ్చిరెడ్డిగూడెం గ్రామాల నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే 118 మంది విద్యార్థులు ఈ ఏడాది కొత్తగా పాఠశాలలో చేరారు. గతంలో 108 మంది విద్యార్థులు ఉండగా కొత్తగా చేరిన వారితో కలిసి ఏకంగా 226కు చేరింది. రామన్నపేట మండలకేంద్రం నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే 22మంది విద్యార్థులు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్కిళ్ల పాఠశాలకు రావడం గమనార్హం.

అప్‌గ్రేడ్ అయిన పాఠశాల

గ్రామస్తుల విన్నపం మేరకు కలెక్టర్ హనుమంతరావు పాఠశాలను ఎనిమిదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్‌కు సిఫారసు చేశారు. వసతులు, విద్యార్థుల సంఖ్యను పరిశీలించిన విద్యాశాఖ వారు ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది వరకు 7వ తరగతి వరకు విద్యాబోధన జరగగా ప్రస్తుతం 8వ తరగతి వరకు విద్యా బోధన అందుతుంది. అయితే రాష్ట్రం మొత్తం మీద ఈ విద్యా సంవత్సరంలో అప్‌గ్రేడ్ అయిన ఏకైక పాఠశాల ఇదే కావడం విశేషం.



కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

తరగతుల వారీగా విద్యార్థుల వివరాలు

తరగతి	2024-25	2025-26
1వ	24	32
2వ	12	28
3వ	20	31
4వ	17	31
5వ	14	30
6వ	13	31
7వ	08	25
8వ	-	18
మొత్తం	108	228

ఇద్దరు పిల్లలను చేర్పించా



మా ఇద్దరు పిల్లలు గత ఏడాది వరకు ప్రైవేటు పాఠశాలలో చదివించాను. ఇస్కిళ్ల ప్రాథమిక పాఠశాలలో వసతులు, విద్యా బోధన గురించి తెలుసుకున్నారు. ఈ ఏడాది మా ఇద్దరు పిల్లలను ఇస్కిళ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో చేర్పించాను. విద్యాబోధన క్రమ శిక్షణ చాలా బాగుంది. పాఠశాల అభివృద్ధికి దాతల సహకరించడం అభినందనీయం.

– సూరెపల్లి మదన్‌మోహన్ రామన్నపేట

ఉత్తమ బోధన అందించడమే లక్ష్యం



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడమే ఫౌండేషన్ లక్ష్యం. అందులో భాగంగానే సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో అత్యాధునిక వసతులు కల్పించాం. అదనపు బోధకులను, సహాయకులను నియమించాం. పాఠశాలలో నిర్వహించే ప్రతీ కార్యక్రమానికి తోడ్పాటు అందిస్తున్నాం. ఫౌండేషన్ అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నాం.

– కె.జీవన, సుమధుర ఫౌండేషన్ ప్రతినిధి

విద్యార్థుల సంఖ్య పెరిగింది

పాఠశాల అభివృద్ధికి సుమధుర ఫౌండేషన్ అందిస్తున్న సహకారం గొప్పది. పాఠశాలలో వసతులు మెరుగుపడడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నాం.

– శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు

క్లుప్తంగా

యాదాద్రీశుడిని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశం గౌడ్



మాజీ మంత్రి రాజేశంగౌడ్‌కు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని ఆదివారం మాజీ మంత్రి రాజేశం గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వయంభూ మూర్తులను దర్శించుకుని, ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చ మూర్తుల చెంత అష్టోత్తర పూజలో పాల్గొన్నారు. శ్రీస్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశంగౌడ్‌కు అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

అడ్డగూడూర్ : ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మానుపాటి అంజయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మానుపాటి అంజయ్య, ప్రధాన కార్యదర్శి సుల్తాన్ రామస్వామి, సలహాదారులుగా దేవసరి పెద్దులును ఎన్నుకున్నారు. మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా సుల్తాన విజయలక్ష్మి , ప్రధానకార్యదర్శిగా మానుపాటి రజిత, సభ్యులుగా రస్తాపురం అనిత, మానుపాటి మంగమ్మ, మేడ పద్మ, సత్తమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మానుపాటి భిక్షం కూతాటి అంజయ్య, సుల్తాన్ ఎల్లయ్య, కేలిరి వెంకన్న, దేవసరి ఎల్లయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని జేవీ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీత లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షుడిగా కేసారం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా విడెం విష్ణు, ప్రధానకార్యదర్శిగా రచ్చ వినోద్, సహాయకార్యదర్శిగా భోగ మార్కండేయ, కోశాధికారిగా పున్న నవీన్, కార్యవర్గసభ్యులుగా భోగ సురేశ్, రాపోలు బాలసుబ్రమణ్యం , తడ్క మధు, తాటి శ్రీహరి, దొడ్డమోని హరినాథ్ ఎన్నికయ్యారు.

బీజేపీ మండల కమిటీ..

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా రాగటి మత్స్యగిరి, మండల ఉపాధ్యక్షుడిగా బండ సోమయ్య, కోశాధికారిగా బూడిద నరసింహ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, తడిసిన మల్లారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి, నాయకులు మజ్జిగ నరేష్, సూదగాని శ్రీహరి, మద్దెల బాలనర్సయ్య, మేడి సాగర్ పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని టీవీలలో బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ శాఖ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, తుమ్మల మురళీధర్‌రెడ్డి, ఏనుగు జితేందర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేషం, నాయకులు రేగుంటి శ్రీనివాస్, బద్దం మహేందర్‌రెడ్డి, తీగల శ్రీధర్ గౌడ్, యాదగిరి, ఉమేష్, రమాదేవి, జితేందర్‌రెడ్డి, భీముడు, తిరుమల్‌రెడ్డి, సతీష్, ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ ఉత్సవాలు



సంత్ సేవాలాల్ ఉత్సవంలో పాల్గొన్న తండావాసులు

తుర్కపల్లి: మండలంలోని దయ్యంబండ తండాలో సంత్ సేవాలాల్ ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ బాస్కర్ రెడ్డి, తుమ్మల తిరుపతి రెడ్డి, నవీన్ నాయక్, నరేందర్, సుదాకర్ నాయక్, జయందర్ పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

మోత్కూరు : వలిగొండ మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న సీపీఐ జిల్లా మహా సభలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల శేఖర్‌రెడ్డి, మండల సహాయ కార్యదర్శి పుల్కరం మల్లేష్, మోత్కూరు పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, పోచం కన్నయ్య, పెండెం వెంకటేశ్వర్లు, వల్లపు అంతయ్య, ఎర్ర బాబు, దొండ ఎల్లయ్య, కొమ్ము రాములు, గొలుసుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు: వలిగొండలో ఈ నెల 29న సీపీఐ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా సభలకు కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పోతు ప్రవీణ్, బుజ్జి శంకరయ్య, భవాని, యాట ఉపేందర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజాపేట: సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సిద్దులు, మూల పోచయ్య, ఒగ్గు కర్ణాకర్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ కట్టమైసమ్మదేవి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ముప్పిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నల్ల నాగేశ్, ప్రధానకార్యదర్శి దొడ్డమోని దినేశ్, సహాయకార్యదర్శి గొరుకంటి బాలయ్య, సంకు నర్సింహ, కొమ్ము చంద్రయ్య, సైదులు, కొమ్ము లక్ష్మణ్, ఇబ్రహీంపట్నం అంజయ్య, దానయ్య, గునిగంటి మల్లేశ్, చేరాల నర్సింహ, పెంటయ్య, తంగెళ్ల దశరథ, లింగయ్య యాదయ్య, ఊశయ్య, చెక్క బస్వరాజ్, ప్రభాకర్, సత్యనారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

విద్యుత్ స్తంభం ఏర్పాటు



పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం

సాక్షి ఎఫెక్ట్..

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ స్తంభానికి బదులు తాటి మొద్దును నాటి విద్యుత్ తీగలను లాగారు. దీనిపై సాక్షి దిన పత్రికలో తాటి మొద్దే.. విద్యుత్ స్తంభం అనే శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆదివారం తాటి మొద్దును తొలగించి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఈ అంబాల నర్సింహ, విద్యుత్ లైన్‌మెన్ సోమయ్య తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి: పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి రైతు బజార్ వరకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేడయంతో పాటు డీపీఆర్ మార్పు చేసే పనుల్లో భాగంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ చౌరస్తా, తాతానగర్,పాత శిల్ప హోటల్, జగదేవ్‌పూర్ చౌరస్తా,ఎల్‌బీసీ ఆఫీసు ఎదురుగా మీనానగర్,జలీల్‌పూర, ఏరియా ఆస్పత్రి,పాత గ్రంథాలయం, ప్రిన్స్‌చౌరస్తా వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సర్వీస్‌లను కొత్త ఎల్‌టీ లైన్‌కు మార్పు చేసేందుకు కొత్త సర్వీస్ వైరు సిద్దంగా ఉంచుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మోత్కూరులో అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారన్నారు. అధిక వడ్డీలు కట్టలేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆయన వెంట విద్యార్థుల రాజకీయ పార్టీ మండల అధ్యక్షులు మల్లెబోయిన మహేష్, బాబా షరీఫ్, అన్నెపు హరిబాబు, మెంట సిద్దులు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న పడమటి జగన్‌మోహన్‌రెడ్డి

యాదగిరిగుట్ట: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం స్థానిక సంస్థల మండల కార్యశాలను బీజేపీ మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నడపడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రజలు ఓటేసేందుకు సిద్ధంగా లేరన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల కో కన్వీనర్ గంధమల్ల మహేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యం, మాజీ మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్, దొంత భరత్‌చంద్ర, ఉపాధ్యక్షులు ఏలూరి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బూరు వీరస్వామి, మండల కోశాధికారి శారాజీ లక్ష్మయ్య, మండల కార్యదర్శి చింతల సునీత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, యాట పెంటయ్య, కొక్కొండ లక్ష్మనారాయణ, నరేంద్ర నాయక్, ఆకుల రమేష్, జక్కుల వెంకటేష్, బీమరి కుమార్, పురుషోత్తంరెడ్డి, వేణు, ప్రభాకర్, డొంకెన రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

గుండాల : స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీజేపీ భువనగిరి టౌన్ అధ్యక్షుడు బందాపురం బలరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు పింగిళి విజయ్‌రెడ్డి, నాయకులు సీహెచ్.నాగయ్య, సురేష్, చంద్రశేఖర్, నాగిరెడ్డి, వివాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, బాలయ్య, రమేష్, వెంకన్న, సాయితేజ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌కు చెందిన 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జేవీఎస్ఎస్ మణి, నరేందర్‌రెడ్డి, మురళీ, ఇంతియాజ్, లింగయ్య, మురళీ, ఉమామహేశ్వర్, రమేష్, మధు, విక్రం, నర్సిరెడ్డి, సాయి, మహేష్, గోవర్ధన్‌రెడ్డి, రాజశేఖర్, శివ, సురేష్, సోమరాజు, నవీన్‌రెడ్డి, శృతి, స్వాతి, విజయలక్ష్మీ, చంద్రిక, స్వప్న పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరి: ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రపులూ రామిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ఉద్యకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఉద్యకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమిటీ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జారెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రన్నప్రసాద్, బట్టు రాంచంద్రయ్య, ఓయు విద్యార్థి సంఘం నాయకులు కంచర్ల బద్రి, మంచాల వెంకటస్వామి, ఎర్ర జాన్సన్, జహంగీర్, కొండాపురం శ్రీను, పోట్ట కిరణ్, లావణ్య,రాంచందర్, యాదగిరి, కోమురయ్య, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ యాదగిరి , మహిళ విభాగం కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు కొతి మాధవిరెడ్డి, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, యాదగిరి, శ్రీరాముల నర్సింహ, విప్లవరెడ్డి, గుర్రం పరమేష్, తెలంగాణ భిక్షం, రాచకొండ గిరిబాబు, భూపతి రాములు, మట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న రాంరెడ్డి

మోత్కూరు : దాతల సహకారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎగమాటి రాంరెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో మసీదు ఆవరణలో నిర్మించిన రేకుల షెడ్డు, ధర్మాపురంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, జినుకల కనకయ్య, కారుపోతుల వెంకన్న, మెంట నగేష్, మార్కెట్ డైరెక్టర్ సమీర్, పురుగుల నర్సింహ, రమేష్, వెంకటయ్య, లింగయ్య, లింగయ్య, ఖలీల్, మున్నీర్ పాల్గొన్నారు.

ఎకరం పంటకు ఐదు నిమిషాల్లో పిచికారీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన ఒక రైతు పత్తి చేనుకు డ్రోన్‌తో మందు పిచికారీ చేయించాడు. కేవలం ఐదు నిముషాల్లో ఎకరం పత్తి చేనుకు మందు పిచికారీ పూర్తయ్యిందని స్ప్రేయర్‌తో ఎకరానికి గంట సమయం తీసుకుంటుందని.. డ్రోన్‌తో సమయం ఆదా అయినట్లు రైతు తెలిపాడు. ఎకరానికి రూ.500 చార్జ్ తీసుకుంటున్నట్లు డ్రోన్ నిర్వాహకుడు మారుపాక శ్రవణ్ తెలిపాడు.



డ్రోన్‌తో పిచికారీ చేస్తున్న యువకుడు

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన సిరికొండ అంజయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనరసింహా రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి పీఏసీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతుడి కుటుంబానికి రూ. 30వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు పెద్దింటి మల్లారెడ్డి, సీఈవో నల్లమాస రాములు, సిబ్బంది నరసింహ, సయ్యద్ హనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన కానుగుల చంద్రమ్మ ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని ఆదివారం సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీస భిక్షపతి, రేగొండ రాంబాబు, కొరుటూరి ఆంజనేయులు, గొర్ల రాజు, కొల కృష్ణ, నర్సింహులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మొగిలిపాక ఎల్లస్వామి నాయనమ్మ నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు ఎర్ర చిన్నశంకరయ్య, ఉడుతల వాసుదేవ్, రెవెల్లి అశోక్, మొగిలిపాక యాదగిరి, మహేశ్, ఇస్తారి, శ్రీను పలువరు నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్

కార్గిల్ విజయ్ దివస్

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి, శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శనివారం రాత్రి కార్గిల్ విజయ్ దివాస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు దొంతర బోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్‌రెడ్డి, శివాజి యువజన మండలి అధ్యక్షుడు మజ్జిగ నరేష్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పుట్ట రామచంద్రారెడ్డికి నివాళి

ఆత్మకూరు(ఎం): మండలంలోని పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పుట్ట నర్సిరెడ్డి తండ్రి పుట్ట రామచంద్రారెడ్డి ఇటీవల మృతి చెందాడు. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్కల స్వామి, నిమ్మనగోటి గణేష్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

తుర్కపల్లి: మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన జాలిగం యేసుదాసు కు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో మంజూరైన ఎల్‌ఓసీని ఆదివారం స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్, గడ్డమీద నిఖిల్ గౌడ్, ఇంద్రపాల కృష్ణ,ఆంజనేయులు, ప్రవీన్ మేకల రామచంద్రం,శివ కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా బోనాల మహోత్సవం



భూదాన్‌పోచంపల్లి : పూజలు చేస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బసవలింగేశ్వరస్వామి కాలనీలో ఆదివారం శ్రీ పోచమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకుని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి మ్మవారికి నైవేద్యం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కొండమడుగు రాజు, పోతగల్ల దానయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్, కర్నాటి పురుషోత్తం, ప్రధానకార్యదర్శి వేముల ఏలేందర్, ఉపాధ్యక్షులు గోదాసు నర్సింహ, సహాయకార్యదర్శి గుండు సత్యనారాయణ, డైరెక్టర్లు బొమ్మ వెంకటేశం, చెక్క కృష్ణ, రమేశ్, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మతల్లి ఊరేగింపు..

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో ఆదివారం శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మతల్లి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని గ్రామంలోని దేవాలయం నుంచి చెరువుకట్ట కింద శివాలయానికి వెళ్లే దారిలో గల ప్రధాన దేవాలయానికి ఊరేగింపు తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. ఊరేగింపు సమయంలో యువకులు నృత్యాలతో, మహిళలు కోలాటాలతో సందడి చేశారు.



రామన్నపేట : ఇంద్రపాలనగరంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

సరస్వతి విద్యాలయంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో ఆదివారం బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకుని సందడి చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తౌర్ర విష్ణు , ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, సిబ్బంది చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్ష్మి, ఉపేంద్ర, రేణుక, లావణ్య పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): బోనాలతో విద్యార్థులు